క్లుప్తంగా

సీఎం కృషితోనే..



జనగామ రూరల్: దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఎంపీపీ మేకల కళింగరాజు అన్నారు. గురువారం జనగామ మండలంలోని ఓబుల్‌కేశ్వాపూర్‌లో సర్పంచ్ చేర్యాల రేణుకబాలరాజుతో కలిసి ఆయన కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. 127 మందికి కంటి పరీక్షలు చేయగా, 20 మందికి రీడింగ్ అద్దాలు అందించారు. ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈఓ వసంత, జెడ్పీటీసీ నిమ్మతి దీపిక, ఎంపీవో సంపత్ కుమార్, కార్యదర్శి రేణుక, డాక్టర్‌లు ప్రవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహితుల చేయూత



రఘునాథపల్లి: మండల కేంద్రానికి చెందిన వరదాడి యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. యాకయ్య చిన్ననాటి 10వ తరగతి స్నేహితులు అండగా నిలిచారు. గురువారం కదారి శ్రీనివాస్, బిర్రు ప్రవీణ్‌కుమార్, ఇమ్మడిశెట్టి రఘు, టేకులపల్లి కరుణాకర్‌లు స్నేహితుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.24,000 నగదు అందజేసి దాతృత్వం చాటారు. ఆపదలో ఉన్న మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహకారం అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

గుడిసెవాసులకు పట్టాలివ్వాలి

ధర్మసాగర్ : మండలంలోని ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలివ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పేదలు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించగా రాములు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలిస్తామని, డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి అమలు చేయడాన్ని విస్మరించిందని విమర్శించారు. స్థలమున్న పేదలకు ఇల్లు కట్టుకోవడానికి రూ.3 లక్షలిస్తామని కొద్ది కాలంగా ప్రభుత్వం చెబుతుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రూ.3 లక్షల వ్యయంతో ఇల్లు ఎలా నిర్మించుకుంటారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇళ్లు కట్టించాలని, లేదంటే రూ.5 లక్షలు సాయం అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ రజనీకి వినతపత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బొల్లం సాంబరాజు, కార్మిక సంఘం జిల్లా నాయకులు అంబాల స్వరూప, ఈర్ల సురేందర్, సతీష్, భాగ్య, వెంకటయ్య, సరోజన, మమత, అరుణ పాల్గొన్నారు.

పనిలో అంకితభావం చాలా ముఖ్యం

కేయూ క్యాంపస్: పనిలో నిబద్ధత, అంకితభావం చాలా ముఖ్యమని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావు అన్నారు. వసతిగృహంలో ఉద్యోగిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఎ.కొమురయ్యను విశ్వవిద్యాలయం కమిటీహాల్‌లో గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడారు.

గురుకుల విద్యార్థులకు బహుమతుల ప్రదానం

మడికొండ: 2020 -2021 విద్యా సంవత్సరంలో నగదు ప్రోత్సాహక బహుమతులు అందుకున్న సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులను రీజనల్ కోఆర్డినేటర్ విద్యారాణి, కళాశాల ప్రిన్సిపాల్ దాసరి ఉమామహేశ్వరి, మడికొండ ఇన్‌స్పెక్టర్ వేణు, తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థుల మధ్య పోటీతత్వాన్ని పెంపొందించి వారు ఉన్నతంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రోత్సాహక బహుమతులను ప్రభుత్వం అందజేస్తోందని తెలిపారు. ఐఐటీలో సీటు సాధించిన విద్యార్థులకు రూ.50వేలు, ఎన్ఐటీలో సీటు సాధించిన విద్యార్థులకు రూ.40వేలు, ఇతర ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు ఎంపికైన విద్యార్థులకు రూ.30వేల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని సర్కారు అందజేస్తోందని వివరించారు. గురుకులం సీహెచ్.నవ్య ఎంబీబీఎస్ (భాస్కర మెడికల్ కళాశాల మొయినాబాద్), వి.అస్మిత బీఏఎంఎస్ (బీఆర్‌కేఆర్ కాలేజ్ ఆఫ్ ఆయుర్వేదిక్ కాలేజీ హైదరాబాద్), కే.రమ్య బీఎస్‌ఈ (అగ్రికల్చర్ యూనివర్సిటీ రాజేంద్రనగర్), జి.నీరజ (ఎన్ఐటీ ఢిల్లీ), కే.యోహన (ఎన్ఐటీ కాలికట్)లో సీటు సాధించగా వారిని సన్మానించారు.

‘కంటి వెలుగు’ షురూ..



చిల్పూరు: నష్కల్‌లో కంటివెలుగు క్యాంపును ప్రారంభించిన జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి



లింగాలఘణపురం: కంటివెలుగు శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



నర్మెట: అద్దాలు అందజేస్తున్న ఎంపీపీ గోవర్ధన్



కొడకండ్లలో.. డీసీసీబీ వైస్ చైర్మన్ కేవీఆర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరూ కంటి చూపు సమస్యతో బాధపడవద్దనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఆరోగ్య తెలంగాణలో భాగంగా కంటివెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చారన్నారు. కంటివెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవలని కోరారు. అనంతరం వైద్యసిబ్బంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరార్థులకు అద్దాలు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి , ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



బచ్చన్నపేట: కంటి అద్దాలు అందజేస్తున్న రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ రమణారెడ్డి



రఘునాథపల్లి: కోమళ్లలో .. ఎంపీపీ వరలక్ష్మి



దేవరుప్పుల: కంటి పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది



స్టేషన్‌ఘన్‌పూర్: ఇప్పగూడెంలో శిబిరాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డీఓ కృష్ణవేణి



చిల్పూరు: మాట్లాడుతున్న ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత



తరిగొప్పులలో.. ఎంపీపీ జొన్నగోని అరిత



జఫర్‌గఢ్‌లో.. ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ బేబి

సర్పంచ్ వర్సెస్ ఎంపీపీ

● అధికారులకు తప్పని తిప్పలు

లింగాలఘణపురం: మండల పరిధి నెల్లుట్ల సర్పంచ్ చిట్ల స్వరూపరాణిభూపాల్‌రెడ్డి, స్థానిక ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి మధ్య పట్టింపుల కారణంగా అధికార యంత్రాంగానికి తిప్పలు తప్పడం లేదు. గ్రామంలో ఏ కార్యక్రమం చేపట్టినా తమకు తెలియకుండా జరగొద్దంటూ వారు పట్టుపడుతుండడంతో అధికారులకు తలనొప్పిగా మారింది. తాజాగా గురువారం ‘కంటి వెలుగు’ కార్యక్రమంలోనూ వారి ఆధిపత్య పోరు కొనసాగింది. ఉదయం 9 గంటలకు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మొదట సర్పంచ్ స్వరూపరాణి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12.30 గంటలకు ఎమ్మెల్యే రాజయ్య ఎంపీపీ జయశ్రీతో మరోసారి రిబ్బన్ కట్ చేయించడం గమనార్హం.

దుప్పట్ల పంపిణీ



దేవరుప్పుల : మండలంలోని సీతారాంపురం అనాథ శరణాలయంలోని వృద్ధులకు బీజేపీ రాష్ట్ర నాయకుడు లేగ రాంమోహన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని గురువారం దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నీర్మాలలో రాంమోహన్‌రెడ్డిని బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు ఘనంగా సన్మానించి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి, రమేష్, పాలకుర్తి ప్రభారీ జగన్‌మోహన్‌రెడ్డి, బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, బల్ల శ్రీను, లేగ వెంకట్ రెడ్డి, దుబ్బాక రాజశేఖర్, చింత సృజన్, సిలువేరు కృష్ణమూర్తి, పెద్దగొని రాజు, దండు శ్రీను ఉన్నారు.

సేంద్రియ సాగుతో బహుళ ప్రయోజనాలు

కొడకండ్ల: రైతులు సేంద్రియ సాగు చేయడం ద్వారా బహుళ ప్రయోజనాలు పొందవచ్చని లోడి సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ విజయ్‌పాల్ అన్నారు. గురువారం గిర్నితండాలోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. 16 గ్రామాల్లో పేదరిక నిర్మూలనలో భాగంగా సన్న, చిన్న కారు రైతులకు రసాయన రహిత పంటల సాగుకై సేంద్రియ సాగు కోసం జీవామృతం, డీకంపోజర్ ఘనజీవామృతం తయారు చేసుకొనేందుకు ఇన్‌పుట్‌లు, డ్రమ్స్, ఎల్లో బ్లూ ప్లేట్స్ అందిస్తున్నామన్నారు. సేంద్రియ సాగుతో రసాయన ఎరువుల వాడకం తగ్గుతుందని, మంచి ఆరోగ్యం చేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా రైతులకు డ్రమ్ములు, ఇన్‌పుట్‌లు ఆయన పంపిణీ చేశారు. సంస్థ కోఆర్డినేటరు సతీష్‌రెడ్డి, టెక్నికల్ కోఆర్డినేటరు శౌరెడ్డి, ఆర్గనైజర్లు బాకి శ్యాంప్రసాద్, శ్రీనివాస్, రహమాన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విజయ్‌పాల్

‘దివ్యాంగ బంధు’ అందించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు మాదిరిగా దివ్యాంగులకు దివ్యాంగబంధు అందించాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్ డిమాండ్ చేశారు. మండలంలోని కొత్తపల్లిలో దివ్యాంగుల గ్రామ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో 20 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారని, వీరిలో కేవలం 4.83 లక్షల మందికి మాత్రమే పింఛన్లు అందిస్తున్నారని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో పింఛన్ ఏ మూలకు సరిపోవడం లేదన్నారు. దివ్యాంగులకు నెలకు పింఛన్ రూ.10వేలు అందించాలని, దివ్యాంగబంధు ప్రవేశపెట్టాలని, ఉచిత విద్యుత్‌ను అందించాలని, దివ్యాంగుల అభివృద్ధికి, సాధికారతకు ప్రత్యేక చొరవతో పనిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలపై ఈనెల 30న నిర్వహించే ఛలో కలెక్టరేట్ మహాధర్నాకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పిట్టల కుమార్, ఆకారపు కుమార్, యాదగిరి, శ్రీనివాస్, కొత్తపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు బి.లింగస్వామి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ, దార అరుణ, భాగ్య, యాదమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సురేందర్

పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ కృష్ణవేణి

బచ్చన్నపేట: విద్యార్థులు చదువులో పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని, అప్పుడే మరింత ముందుకు సాగుతారని మండలంలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కర్ల కృష్ణవేణి అన్నారు. గురువారం పాఠశాలలో ప్రజాకవి వేమన జయంతి సందర్భంగా ఆ ఫౌండేషన్ వారు విద్యార్థులకు వేమన పద్యాల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. బహుమతులతో పాటు పథకాలు, వేమన శతకం పుస్తకాలను కూడా అందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా కవుల పద్యాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయని అన్నారు. ఉపాధ్యాయులు మీసాల సుధాకర్, స్వర్గం నర్సింహులు, పర్విన్, దేవేందర్, చంద్రశేఖర్, రామకృష్ణ, జానకి, రత్నకుమారి, సిరాజున్నీసా, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

‘పాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి’

చిల్పూరు: ఈనెల 26న టీపీసీసీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహించే పాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట వద్ద ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో గురువారం టీపీసీసీ ఆదేశాల మేరకు పార్టీ నూతన మండల అధ్యక్షుడి కోసం సాదం గట్టయ్య ఆధ్వర్యంలో మండల స్థాయి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ కార్యకర్త నుంచి అభిప్రాయ సేకరణ చేశారు. నాయకులు సాదం గట్టయ్యయాదవ్, నీల రాకేష్, దేవి తిరుపతి రెడ్డి, పరమేశ్వర్, పవన్, ట్యాడ సునీల్, పుల్యాల నారాయణరెడ్డి, యాదగిరి, సాదం రాజు, బత్తిని కిష్టయ్య, భీమగోని రాజు, జక్కం భాస్కర్ పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో నరేందర్‌రెడ్డి

దండోరా సభను విజయవంతం చేయండి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రఘునాథపల్లి: ఈ నెల 22న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న దళిత గిరిజన ఆత్మ గౌరవ దండోరా సభను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా దళిత కాంగ్రెస్ నాయకులు దబ్బెట రమేష్, హర్షం అశోక్, బొడ్డు అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో సంఘం నాయకులతో కలిసి చలో నాగర్‌కర్నూల్ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత గిరిజన సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం నిర్వహించే సభకు ఇంటింటి నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు మేకల నరేందర్, మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, ఎంపీటీసీ అల్లిబిల్లి కృష్ణ, నాయకులు తూడి సుదర్శన్, బొల్లపల్లి కుమారస్వామి, కడారి రవి, జీడికంటి రాజ్‌కుమార్, బొల్లపల్లి కుమారస్వామి, గొల్లూరి పృథ్వీరాజ్, ఎడ్ల బాలు, ఎడ్ల వెంకటస్వామి పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించడం సరికాదు



వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

జనగామ రూరల్: నిజామాబాద్ జిల్లాలోని కోటగిరిలో బీజేపీ, ఆర్ఎస్ నాయకులు దళిత ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌ను కులం పేరుతో దూషించి గుడి దగ్గరికి తీసుకెళ్లి బొట్టుపెట్టి వీధిలో ఊరేగింపు చేసి అవమానపర్చడం దారుణమని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొట్ల శ్రీను, రాపర్తి రాజు అన్నారు. ఈ మేరకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులపై కేసు నమోదు చేయాలని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయికి వినితి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ బోధిస్తున్న దళితుడైన టీచర్ మల్లికార్జున్ గతంలో వినాయక చందా ఇవ్వలేదని కక్ష సాధింపుతో అవమాన పర్చడం సరికాదని అన్నారు. మతోన్మాద చర్యలు తిప్పి కొట్టాలన్నారు. దళిత, గిరిజన ఉద్యోగులు వివక్షకు గురవుతున్నారని వెంటనే ఇలాంటి అవమానాలు, దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి సుంచు విజేందర్, ఏ రాజు, చందు తదితరులు పాల్గొన్నారు.

వంట మనుషులుగా చైర్మన్ దంపతులు

లింగాలఘణపురం: తాను పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ నని నామూసి పడలేదు.. సిగ్గుపడలేదు.. పాఠశాలలోని విద్యార్థులను తమ పిల్లలుగా భావించాడు. పాఠశాలలో పిల్లలకు మధ్యాహ్న భోజనం వండేందుకు మహిళ సంఘాల మహిళలు ఎవరు ముందుకు రాని సమయంలో చైర్మన్ ఉప్పలయ్య, అతని భార్య ఉమ ఇద్దరు దంపతులు ముందుకు వచ్చి పిల్లలకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్నారు. మండలంలోని నెల్లుట్ల ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ బొట్ల ఉప్పలయ్య, అతని భార్య బొట్ల ఉమ ఏడాదిగా ఉన్నత పాఠశాలలోని 84 మంది, ప్రాథమిక పాఠశాలలోని 120 మంది విద్యార్థులకు ఒకే చోట మధ్యాహ్న భోజనం వండి పెడుతూ ఔరా అనిపించుకుంటున్నారు. చైర్మన్‌నన్న భావన లేకుండా విద్యార్థులకు సరైన మెనూ ప్రకారం భోజనం వండిపెడుతున్నాడు. తొమ్మిదో తరగతి చదువుతున్న కూతురు మాదిరిగానే పాఠశాలలోని పిల్లలను భావించి వండి పెడుతున్నామని ఇద్దరం కలిసి వంట చేస్తే రోజు కూలి గిట్టుబాటు అవుతుందని చెబుతున్నారు.



మధ్యాహ్న భోజనం వండుతున్న ఉప్పలయ్య



కూరగాయలు కోస్తున్న చైర్మన్ భార్య ఉమ

బాధిత కుటుంబాలకు పరామర్శ, ఆర్థికసాయం



స్టేషన్‌ఘన్‌పూర్: సంతాపం తెలుపుతున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



చిల్పూరు: ఆర్థిక సాయం అందజేస్తున్న వెంకటేష్

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని పాంనూర్ గ్రామ మాజీ సర్పంచ్, మాజీ కబడ్డీ క్రీడాకారుడు కలకోల మహేందర్(51) గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతిచెందగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య గురువారం గ్రామంలో వేర్వేరుగా మృతదేహాన్ని సందర్శించారు. మహేందర్ మృతదేహంపై పూలమాలలు వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. గ్రామసర్పంచ్ కోతి రేణుకరాములు, నాయకులు బెలిదె వెంకన్న, సీహెచ్.నరేందర్‌రెడ్డి, బూర్ల శంకర్, రజాక్‌యాదవ్, సంపత్‌రెడ్డి ఉన్నారు.

దళితసంఘాల రాష్ట్ర నాయకుడి సంతాపం

పాంనూర్ మాజీ సర్పంచ్ కలకోల మహేందర్ మృతిపై దళిత సంఘాల రాష్ట్ర నాయకుడు కలకోల యాదగిరి ప్రగాఢ సంతాపం తెలిపారు. అనీల్, శివకుమార్, శ్రీను, భీమా, రాజు పాల్గొన్నారు.

మాసిరెడ్డిడెంలో..

జఫర్‌గఢ్: మండలంలోని ఉప్పుగల్లు శివారు మాసిరెడ్డిగూడెంకు చెందిన గాదెపాక కొమురమ్మ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పార్టీ బృందంతో కలిసి గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. సర్పంచ్ గాదెపాక సువర్ణ అయోధ్య, ఎంపీటీసీలు దేవేందర్‌నాయక్, రజాక్ యాదవ్, వడ్లకొండ రంజిత్, యాట అశోక్, నీరటి ప్రభాకర్, శంకర్, తిరుపతి, భాస్కర్ ఉన్నారు.

నష్కల్‌లో..

మండలంలోని నష్కల్ గ్రామానికి చెందిన అరూరి రాజయ్య (50) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు మాదాసి వెంకటేష్ గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు రజనీకర్, పోలోజు జంపయ్యచారి, గణపురం నర్సయ్య, గణేష్, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

బండనాగారంలో..

బచ్చన్నపేట: మండలంలోని బండనాగారంలో మృతి చెందిన మానెపల్లి యాదయ్య కుటుంబ సభ్యులకు గ్రామస్తులు ఆర్థిక సాయాన్ని గురువారం అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబీకులను గ్రామస్తులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిద్ధేశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ చల్ల సురేందర్‌రెడ్డి రూ.2వేలు, ఇజ్జగిరి మహేందర్ వెయ్యి రూపాయలు, పలువురు కూడా అందించారు. మాజీ సర్పంచ్ మానెపల్లి దేవయ్య, చల్ల సుధాకర్‌రెడ్డి, యాదయ్య, నాయకులు బాలరాజు, రాజు పాల్గొన్నారు.

ఉపసర్పంచ్‌కు..

చిల్పూరు: బుధవారం ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ సభకు వెళ్లి అక్కడ అస్వస్థకు గురైన మండలంలోని నష్కల్ గ్రామ ఉప సర్పంచ్ చిర్ర రాజును గురువారం జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి పరామర్శించారు. మరో రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట కర్ణకంటి వెంకటేష్, అరూరి స్వామి ఉన్నారు.

ప్రజా సమస్యలను విస్మరించిన ప్రభుత్వాలు



మాట్లాడుతున్న ఆది సోమన్న

జఫర్‌గఢ్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించాయని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సోమన్న అన్నారు. మండల కేంద్రంలోని రామాలయం అవరణలో మండల కార్యదర్శి జువారి రమేష్ అధ్యక్షతన సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సోమన్న హాజరై మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి నేరవేర్చడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. పార్టీ జిల్లా నాయకులు మంగళంపల్లి జనార్దన్, బొమ్మినేని వెంకట్‌రెడ్డి, మండల గట్టుమల్లు, రడపాక సత్తయ్య, మందబుచ్చయ్య, రడపాక యాదగిరి, కలకోట ప్రభాకర్, మధులాల్ పాల్గొన్నారు.

సీపీఐలో చేరిక

సూరారంలో సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేష్ సమక్షంలో వివిధ పార్టీలకు సంబంధించిన 25 కుటుంబాలు సీపీఐలో గురువారం చేరాయి. వారికి జువారి రమేష్ కండువ కప్పి పార్టీలోకి అహ్వానించారు.